క్లుప్తంగా

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

నాదెండ్ల: గోడ నిర్మిస్తున్న కూలీని కులం పేరుతో దూషించిన వ్యక్తిపై నాదెండ్ల పోలీసులు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సాతులూరు గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన తియ్యగూర పొలేష్ గ్రామంలోని ఓ ప్రైవేటు స్కూలు ప్రహరీగోడ నిర్మిస్తున్నాడు. స్కూలు పక్కనే నివాసం ఉండే మేడంపల్లి శ్రీనివాసరావు మా స్థలంలో గోడ కడతావా అంటూ కులం పేరుతో దూషించాడు. ఈ విషయమై పొలేష్ పోలీసులకు ఫిర్యాదు చేయటంతో మేడంపల్లి శ్రీనివాసరావుపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

ఆపరేషన్ సేఫ్ తనిఖీలు

నరసరావుపేటటౌన్: ఆపరేషన్ సేఫ్ క్యాంపస్‌లో భాగంగా విద్యా సంస్థల సమీపంలోని కిరాణా దుకాణాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తనిఖీలు చేపట్టారు. పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలకు సమీప దూరంలో ఉన్న దుకాణాలు, బడ్డీకొట్టులలో తనిఖీలు చేపట్టారు. పొగాకు ఉత్పత్తులు, గుట్కా నిల్వలు, ఇతర నిషేధిత మత్తు పదార్థాల అమ్మకాలపై స్పెషల్ డ్రైవ్ చేపట్టి దుకాణాల్లో సోదాలు నిర్వహించారు. నిబంధనలకు వ్యతిరేకంగా విక్రయిస్తున్న పొగాకు ఉత్పత్తులను సీజ్ చేశారు. తనిఖీల్లో వన్‌టౌన్ ఎస్‌ఐ అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

కిల్‌కారి యాప్‌తో మెరుగైన సేవలందించాలి

నాదెండ్ల: బాలింతలు, గర్భిణులు, చిన్నారుల సమాచారంతో కూడిన మొబైల్‌యాప్ ద్వారా మరింత మెరుగైన సేవలందించాలని కిల్‌కారి ప్రోగ్రాం జిల్లా అధికారి రాజు చెప్పారు. గణపవరం, నాదెండ్ల పీహెచ్‌సీల్లో మంగళవారం కిల్‌కారి కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశాలు, ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు లబ్ధిదారుల వివరాలను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు ప్రసాద్‌నాయక్, కవితా అనసూయ, సాయిశ్వేత, సిబ్బంది భవానికుమారి, అంజమ్మ, కె.శ్రీనివాసరెడ్డి, జానకీదేవి పాల్గొన్నారు.

అనుమానం పెనుభూతమై వివాహిత హత్య

బొల్లాపల్లి: అనుమానం పెనుభూతమై కట్టుకున్న అర్ధాంగిని భర్త కడతేర్చిన వైనం ఈ సంఘటన మండలంలోని మేళ్ల వాగు గ్రామంలో సోమవారం రాత్రి మహిళ హత్యకు గురైన విషయం విదితమే. బండ్లమోటు పోలీసుల కథనం ప్రకారం మేళ్లవాగు గ్రామానికి చెందిన కృష్ణ కుమారి (34) హత్యకు గురైంది. గత 20 సంవత్సరాల క్రితం బొల్లాపల్లికి చెందిన గంగనబోయిన వెంకటేశ్వర్లు మేళ్ల వాగుకు చెందిన కృష్ణ కుమారికి వివాహమైంది. వీరికి ఇరువురు సంతానం. సంసారంలో గొడవలు రావడంతో పెద్దల సమక్షంలో సర్దుబాటు చేయడంతో కుటుంబంతో సహా మేళ్ల వాగు గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఈ నేపథ్యంలో భార్యాభర్తలు ఇరువురు పొలం పనులకు వెళ్లగా ఇంటికి తిరిగి రాకపోవడంతో పొలంకి వెళ్లి చూడగా కృష్ణకుమారి మృతి చెంది ఉంది. భర్త వెంకటేశ్వర్లు కనిపించపోవటంతో అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన ప్రాంతానికి చేరుకున్న వినుకొండ రూరల్ సీఐ బి.ప్రభాకర్ రావు బండ్లమోటు ఎస్సై ఎ బాలకృష్ణలు విచారణ చేపట్టారు మృతురాలు కుమార్తె శ్రీవాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు రూరల్ సీఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

రొంపిచర్లలో రైతు దినోత్సవం

రొంపిచర్ల: మండలంలో రైతు దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పొలంలో మొక్కలు నాటారు. మండల కేంద్రమైన రొంపిచర్లలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో ప్రసాద్ పాల్గొని నెల్లూరి మల్లిఖార్జునరావుకు చెందిన పొలంలో మొక్కలు నాటారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఉద్యానవన శాఖ అధికారులతో పాటు ఆయా రైతులు, ఉపాధి హామీ కూలీలు, నాయకులు పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలని వినతి

రొంపిచర్ల: మండలంలోని మాచవరం, బెహరావారిపాలెం గ్రామాల మధ్య ఓగేరుపై ఉన్న కుంగిపోయిన వంతెనను పునఃనిర్మించాలని ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోదా రమేష్ కుమార్ కోరారు. ఈ మేరకు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలను కలిసి మంగళవారం వినతి పత్రం అందించినట్లు తెలిపారు. వర్షాలు పడితే ఓగేరు వాగు పొంగి పొర్లుతూ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తుందన్నారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ఈ వాగు వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదొర్కొంటున్నట్లు తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంపీ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

స్మార్ట్ మీటర్ల బిగింపు వ్యతిరేకించండి

నరసరావుపేట రూరల్: ప్రజలకు అదనపు భారంగా ఉన్న స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు చార్జీలను ప్రజలు వ్యతిరేకించాలని సీపీఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆంజనేయులు నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పాలపాడు గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో యువగళం పాదయాత్రలో స్మార్ట్ మీటర్లను పగలకొట్టాలని చెప్పిన మంత్రి నారా లోకేష్ నేడు అదే స్మార్టు మీటర్ల ద్వారా సామాన్య ప్రజానీకంపై అదనపు చార్జీలు వేసి భారాలు మోపడం సరికాదన్నారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందాలలో భాగంగా విద్యుత్ చట్ట సంస్కరణలను తెచ్చి, స్మార్టు మీటర్ల పేరుతో ప్రజలపై భారాలు వేయడాన్ని సీపీఎం తొలి నుంచి వ్యతిరేకిస్తుందన్నారు.


నరసరావుపేటలో రాజన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న డాక్టర్ గోపిరెడ్డి


నరసరావుపేట ప్రకాష్‌నగర్ రిక్షాసెంటర్‌లో నివాళి అర్పిస్తున్న పార్టీ శ్రేణులు


నరసరావుపేటలో ర్యాలీగా వస్తున్న నాయకులు, పార్టీ శ్రేణులు


చిలకలూరిపేటలో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


అంధ విద్యార్థుల మధ్య కేకు కట్‌చేస్తున్న డాక్టర్ గోపిరెడ్డి, గాంధీయాదవ్

మరణంలేని మహారాజు డాక్టర్ వైఎస్సార్

- కీర్తించిన జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి, పార్టీ శ్రేణులు
- ఘనంగా డాక్టర్ వైఎస్సార్‌కు నివాళులు
- రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- ఉత్సాహంగా పాల్గొన్న పార్టీ శ్రేణులు


వినుకొండలో కేక్‌కట్ చేస్తున్న మాజీఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు


రామిరెడ్డి పాలెంలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాసు మహేష్‌రెడ్డి

నరసరావుపేట: పేదల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోయే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన మరణంలేని మహారాజు దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని మాజీ ఎమ్మెల్యే, పార్టీ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ 76వ జయంతోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గంలో డాక్టర్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. స్థానిక జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ విగ్రహానికి వందలాదిమంది పార్టీ శ్రేణుల నడుమ డాక్టర్ గోపిరెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు జోహార్ వైఎస్సార్ అనే నినాదాల మధ్య పూలమాలలు వేసి కేక్ కట్‌చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో జిల్లా విద్యార్థి విభాగ అధ్యక్షులు గుజ్జర్లపూడి ఆకాష్‌కుమార్, సోషల్‌మీడియా విభాగ నియోజకవర్గ అధ్యక్షులు బూదాల కల్యాణ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. అనంతరం పట్టణంలోని రామిరెడ్డిపేట పాత సమితి ఆఫీసు, కేర్ పబ్లిక్ స్కూల్, మిట్ట బజార్, బీసీ కాలనీ, సీబీఎస్ కాలనీ, క్రిస్టియన్‌పాలెం, 60 అడుగుల రోడ్డు, షాలెం నగర్, ప్రకాష్‌నగర్ రిక్షా సెంటర్లలోని వైఎస్సార్ విగ్రహాలకు వందలాదిమంది కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి పూల మాలలు వేసి కేకులు కట్‌చేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక అంధుల పాఠశాలలో అంధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ పంచాయతీరాజ్ విభాగ రాష్ట్ర కార్యదర్శి పడాల చక్రారెడ్డి, జిల్లా రైతు విభాగ అధ్యక్షులు అన్నెంపున్నారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పదముత్తం చిట్టిబాబు, ఇంటలెక్చ్యువల్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఇయం.స్వామి, డ్వాక్రా విభాగ రాష్ట్ర కార్య దర్శి హెల్డా ఫ్లోరెన్స్, డాక్టర్ల విభాగ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ విభాగ అధ్యక్షులు షేక్ రెహమాన్, జిల్లా కార్యదర్శి ఎస్.సుజాతాపాల్, మహిళా విభాగ నియోజకవర్గ అధ్యక్షురాలు బొబ్బిలి శ్రీలక్ష్మి, నరసరావుపేట, రొంపిచర్ల మండల పార్టీ అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, కురుగుంట్ల శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు షేక్ కరిముల్లా, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎస్.సురేంద్ర, అచ్చిశివకోటి, మాదిగ, గిరిజన కార్పొరేషన్ మాజీ డైరక్టర్లు కందుల ఎజ్రా, పాలపర్తి వెంకటేశ్వరావు, మాజీ కౌన్సిలర్లు మాగులూరి రమణారెడ్డి, బీఎస్‌ఆర్‌కే రాజు, బత్తుల పద్మలత, సయ్యద్ మహబ్బీ, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ మాజీ అధ్యక్షుడు కొత్తూరి కిషోర్ బాబు, సీనియర్ నాయకుడు షేక్ ఖాజావలి మాస్టారు, పట్టణ కోశాధికారి అన్నామోహన్, నాయకులు ఎన్‌కే ఆంజనేయులు, భవనం సుధాకరరెడ్డి, హాలీవుడ్ రఘు, పుల్లంశెట్టి శ్రీను, ముడియం శేషమ్మ, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము సుబ్బారెడ్డి, పొలిమేర వెంకటరెడ్డి, వెన్నపూస నాగిరెడ్డి, భవనం నరిసిరెడ్డి, కామిరెడ్డి నరిసిరెడ్డి, సానికొమ్ము రమణారెడ్డి, గంటెనపాటి గాబ్రియేలు, పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు ఇన్‌చార్జీలు, మహిళలు పాల్గొని జోహార్ వైఎస్సార్ నినాదాలతో హోరెత్తిస్తూ నివాళులర్పించారు.

తిమ్మాపురంలో..

యడ్లపాడు: మండలంలోని తిమ్మాపురం గ్రామఎస్సీ కాలనీలో మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్ని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. బోరుగడ్డ భాగ్య రాజు, విజయ్ కుమార్, కృష్ణ, లోకయ్య, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో..

వినుకొండ: దివంగత మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి పరిపాలనలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వైఎస్సార్ సీపీ మాజీ ఎమ్మెల్యే పీఏసీ సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వైఎస్సార్ 76 జయంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏనుగుపాలెం రోడ్డు, ముళ్లమూరు బస్టాండ్ సెంటరులోని రాజన్న విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వైఎస్సార్ జయంతి సందర్భంగా యువ నాయకులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 85 మందికి పైగా రక్తదానం చేశారు. అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఐదు మండలాల నాయకుల, కార్యకర్తలు, పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అంటే సామాన్యుల జీవితాలకు ఒక భరోసా అని, ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచి ఉంటారని వైఎస్సార్ సీపీ నాయకులు చెప్పారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భాస్కర్ సెంటర్‌లోని డాక్టర్ వైఎస్సార్, మాజీ ఎమ్మెల్యే సోమేపల్లి సాంబయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీమంత్రి విడదల రజిని నివాసప్రాంగణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించా రు. జన్మదిన కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ చిలకలూరిపేటమండల, నాదెండ్ల, యడ్లపాడు మండలాల అధ్యక్షులు షేక్ దరియావలి, దేవినేని శంకరరావు, మంగు ఏడుకొండలు, వడ్డేపలి నరసింహరావు, జిల్లా యువజన యువజన విభాగం కందుల శ్రీకాంత్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి కోటిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వలేటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి పఠాన్ తలహాఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ఉడతా వెంకటేశ్వరరావు, తాళ్ల అంజిరెడ్డి, కుప్పాల ప్రభుదాసునాయుడు, ఏకాంబరపు సునీత, కొచ్చెర్ల కిషోర్, మైలా రాజేష్, బండారు జయకుమార్, గుత్తా వేమలయ్య, గోపతోటి జాన్, సైదావలి పాల్గొన్నారు.

యడ్లపాడులో..

యడ్లపాడు: దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి ఉత్సవాలను మండలంలోని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలస్థాయి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ ప్రజాప్రతినిధులు ఇతర ముఖ్య నేతల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు పండుగలా జరిగాయి. భారీ కేక్‌లను కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. పేదలకు అల్పాహారం, పండ్లు పంచిపెట్టారు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పార్టీ మండల అధ్యక్షులు వడ్డేపల్లి నరసింహ(రావు) రాజు హాజరై వైఎస్సార్ హయాంలో మండలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి స్మరించుకున్నారు. అనంతరం నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలకు నాయకు లు తరలివెళ్లారు. కార్యక్రమంలో నాయకులు చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, పిడతల దయాసాగర్, సయ్యద్ సుభాని, కీర్తి అరుణ్‌కుమార్, కల్లూరి హరిబాబు, కొప్పుల శ్యామ్యేల్‌పాల్, బింజు సాంబశివరావు, వడ్లాన అంకమ్మరావు, పల్లపు రవి తదితరులు పాల్గొన్నారు. లింగారావుపాలెం కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆలోకం వెంకటలక్ష్మీ నారాయణ, మండెపూడి శ్రీనివాసరావు, షేక్ మాబుసుభాని, కనపర్తి సుబ్బారావు, బొల్లా పేరయ్య పాల్గొన్నారు. జాలాది గ్రామంలో వైఎస్సార్‌సీపీ మాజీ మండలపార్టీ అధ్యక్షులు ఘంటా శంకర్ ఆధ్వర్యంలో మాజీ సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు ఘంటా రాము, నాయకులు ఘంటా వీరరాఘవయ్య, శేషగిరిరావు, కర్రా అల్ఫోను, కొండేటి కోటయ్య, శ్రీనివాసరావు, ఆదాం పాల్గొన్నారు.

వినుకొండ నియోజకవర్గంలో...

వినుకొండ: వినుకొండ నియోజకవర్గం వ్యాప్తంగా వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు పార్టీ నాయకులు వైఎస్ అభిమానులు వైఎస్సార్ 76 వజయంతి కార్యక్రమాలు నిర్వహించారు. వినుకొడం రూరల్‌మండం వితంరాజుపల్లి గ్రామంలో ఎంపిపి జయశ్రీ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన సెంటరులో గల వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వినుకొండ రూరల్ మండలం చీకటీగలపాలెం, అడ్డరోడ్డు,శివాపురం,దొండపాడు, కొప్పుకొండ, నీలగంగవరం, కొత్తపాలెం, ఉప్పరపాలెం, నాగులవరం గ్రామాలతోపాటు పలుగ్రామాలల్లో వైఎస్సార్ జయంతివేడుకలు నిర్వహించారు. ఈపూరు మండలంలోని ఈపూరు, అగ్నిగుండాల, బొమ్మరాజుపల్లి, వనికుంట, గ్రామలతోపాటు పలుగ్రామాలల్లో వైఎస్సార్ జయంతివేడుకలు ఘనంగా నిర్వహించారు.

అంధ విద్యార్థుల పాఠశాలలో...

నరసరావుపేట: స్థానిక లూథరన్ అంధుల పాఠశాలలో మంగళవారం డాక్టర్ వైఎస్సార్ జయంతిని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ అధ్యక్షులు ఎస్.గాంధీయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరై అంధ విద్యార్థుల మధ్య కేకు కట్ చేసి పంపిణీ చేశారు. వారందరికీ అన్నదానం నిర్వహించారు.గురజాల మున్సిపల్ వైస్ ఛైర్మన్ మన్నెప్రసాదు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: మండలంలోని కనమర్లపూడి, శావల్యాపురం, పోట్లూరు,గుంటుపాలెం, కారుమంచి, వేల్పూరు తదితర గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మండలంలోని కనమర్లపూడి గ్రామం ఎస్సీ కాలనీలో ఉన్న డాక్టరు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలల వేసి ఘన నివాళీ అర్పించి కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి భీమని అంకారావు, వైస్సార్ మండల కన్వీనర్ బోడెపూడి కొండలు, ఉపాధక్షులు, తిరివిధి రమణారావు, మాజీ మార్కెటు యార్డు సభ్యులు బోడెపూడి శ్రీనివాసరావు, జెసీఎస్ ఉపాధ్యక్షులు పాట్టిపాటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ తన్నీరు అంకారావు, నలబోలు శ్రీహరి, కార్యదర్శి అబ్బూరి లక్ష్మీనారాయణ, ముంద్రు ప్రభుకుమార్, ముంద్రు రాఘవరావు, ప్రచార విభాగ అధ్యక్షులు పాపసాని సురేష్, విద్యార్థి విభాగపు అధ్యక్షులు పోతుల వెంకటేశ్వర్లు, పంచాయతీ విభాగం మారిశెట్టి శివరాంప్రసాదు, యూత్ అధ్యక్షులు బొల్లా సుబ్బారావు, షేక్ సైదులు, కొణతం ఏరుకలరెడ్డి, తిరివిధుల శ్రీనివాసరావు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రామిరెడ్డిపాలెం, బుచ్చిబాపన్నపాలెం, వడ్లమూడివారిపాలెం, రొంపిచర్ల గ్రామాల్లో నిర్వహించిన జయంతి కార్యక్రమాల్లో మాజీ శాసన సభ్యులు పల్నాడు జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిలు పాల్గొని వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు అన్నెం పున్నారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కురుగుంట శ్రీనివాసరెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, పచ్చవ రవీంద్రబాబు, బీరం భాస్కర్‌రెడ్డి, మోతుకూరి వెంకట్, పునుగోటి వెంకట్రావు, పడాల చక్రారెడ్డి, గెల్లి కోటిరెడ్డి, చపారపు సంజీవరెడ్డి, రమణారెడ్డి, గానుగపంట ఉత్తమ్‌రెడ్డి, సీతయ్య, రాజనాలు వెంకటేశ్వరరెడ్డి, హనిమిరెడ్డి పాల్గొన్నారు.


వెల్లటూరులో నివాళి అర్పిస్తున్న అభిమానులు

నూజెండ్లలో...

నూజెండ్ల: ప్రజల అవసరాలు గుర్తించి, వాగ్దానం చేసి, అమలు చేసిన నాయకుడు డాక్టర్ వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ సంయుక్త కన్వీనర్ అమ్మిరెడ్డి అంజిరెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలు మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. నూజండ్లలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంజిరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వంగూరి ప్రసాద్, మల్లంపాటి అంజిరెడ్డి, గోవిందరెడ్డి, ధర్మారావు, చిట్టి గురవారెడ్డి, జక్కిరెడ్డి పెద్దబ్బాయి, చిన్న అంజిరెడ్డి, ఈపెనగండ్ల చిన్న వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బొల్లాపల్లి మండలంలో

బొల్లాపల్లి: ఊరూరా గ్రామ గ్రామాన దివంగత మహానేత రాజన్న 76వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు పలు గ్రామాల్లో ఆయన విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి జయంతిని జరుపుకున్నారు.వెల్లటూరు రేమిడిచర్ల పేరురుపాడు మేళ్ల వాగు అయ్యన్నపాలెం సరికొండ పాలెం తదితర గ్రామాల్లో రాజశేఖర్ రెడ్డి జయంతిని నిర్వహించారు. వెల్లటూరు గ్రామంలో వైఎస్సార్ అభిమానులు కార్యకర్తలు వైఎస్‌విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

నరసరావుపేట: దివంగత వైఎస్సార్ జయంతి సందర్భంగా జిల్లాలో పలు నియోజకవర్గాల్లో రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలలో 126 మంది రక్తదానం చేశారని జిల్లా చైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు మంగళవారం తెలియజేశారు. వినుకొండ సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జిలు మాజీ ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సత్తెనపల్లి నియోజకవర్గ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి దీనికి సహకరించారన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారని, వినుకొండలో 50, సత్తెనపల్లిలో 33, నరసరావుపేటలో 20 మందితో పాటు మరో బ్లడ్‌బ్యాంకు వినుకొండలో నిర్వహించిన శిబిరంలో మరో 23 మంది రక్తదానం చేశారన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా కోశాధికారి డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ సృజన, బీవీఎల్ ప్రసాద్, బ్లడ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ పాల్గొన్నారు.

యోగి వేమారెడ్డి సేవాసమితి ఆధ్వర్యంలో...

వినుకొండ: యోగి వేమారెడ్డి సేవా సమితి వినుకొండ ఆధ్వర్యంలో దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో రెడ్డి సోదర సోదరీమణులు పాల్గొని పెద్ద ఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు రాజన్న సేవలను కొనియాడారు. సంఘం అధ్యక్షులు అరే శివారెడ్డి మాట్లాడుతూ మహానేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నారని, పేదప్రజలు మరచిపోలేని మహనీయుడన్నారు. సీనియర్ నాయకులు అమ్మిరెడ్డి అంజిరెడ్డి గారు మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి మహనీయులు ఒక్కరే పుడతారని, ప్రజలకోసం పుట్టి ప్రజల కోసమే చనిపోయిన వ్యక్తి అని కొయాడారు. వినుకొండ ఎంపీపీ పగడాల వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు ప్రపంచంలో ఎవరైనా ఉన్నారా అంటే అది రాజశేఖర్ రెడ్డి మాత్రమే అన్నారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సంఘం సెక్రటరీ పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, ట్రెజరర్ యర్రం రామిరెడ్డి, మూలే వెంకటేశ్వర రెడ్డి, ములకా రామతులసి రెడ్డి, కేసరి ప్రకాష్ రెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, మూలే బాల చెన్న రెడ్డి, తుమ్మా రామ కృష్ణారెడ్డి రమణారెడ్డి, సోము వెంకటేశ్వర రెడ్డి, దశరథ రామిరెడ్డి,జయ క్రిష్ణారెడ్డి, బిజ్జం వెంకటేశ్వర రెడ్డి, బిక్కం వెంకట నారాయణ రెడ్డి, సెనిగే నారాయణ రెడ్డి, జనపాల వెంకటేశ్వర రెడ్డి, లేళ్ల అంజిరెడ్డి, యజ్జం రామిరెడ్డి, మనుగుంట రమణా రెడ్డి, సుందర్ రెడ్డి, అనుముల నాసర్ రెడ్డి, రోడ్డా శ్రీనివాసరెడ్డి, మలపాటి కోటిరెడ్డి, మూలే పప్పీ రెడ్డి, ఎంపీపీ మేడం జయరామిరెడ్డి, మేడమ్ నారాయణ రెడ్డి, హాజరై జయప్రదం చేశారు.


వైఎస్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న యోగివేమారెడ్డి సేవాసమితి సభ్యులు

నాదెండ్ల మండలంలో...

నాదెండ్ల: రాష్ట్ర చరిత్రలో జనరంజక పాలనతో అందరి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు చెప్పారు. వైఎస్సార్ 76వ జయంతిని పురస్కరించుకుని గణపవరం పోలేరమ్మ గుడి సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పార్టీ శ్రేణులు పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కెల్లంపల్లి సుందరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాట్రు రమేష్, కౌన్సిలర్లు తులం సుధాకర్, ఆదంవలి, పిల్లి సాగర్‌బాబు, నాయకులు పాల్గొన్నారు. తూబాడులో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మద్దూరి కోటిరెడ్డి ఆధ్వర్యంలో, ఇర్లపాడులో మండల పార్టీ అధ్యక్షుడు మంగు ఏడుకొండలు, సాతులూరులో ఉడతా వెంకటేశ్వర్లు, నాదెండ్లలో కాట్రగడ్డ రామకృష్ణ, చిరుమామిళ్ళలో సర్పంచ్ సింగారెడ్డి లక్ష్మి, కోటిరెడ్డి, బుక్కాపురంలో రవికుమార్, అప్పాపురం, కనపర్రు, చందవరం, సంకురాత్రిపాడు, జంగాలపల్లె, గొరిజవోలు, ఇర్లపాడు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు.


గణపవరంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న పార్టీ శ్రేణులు


మైదవోలు రోడ్డులో నివాళి అర్పిస్తున్న నాయకులు


యడ్లపాడులో నివాళి అర్పిస్తున్న నాయకులు


నూజెండ్లలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు


పులిహోర పంపిణీ చేస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు


అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా..

డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్‌లో అరుదైన శస్త్రచికిత్స

- ఛిద్రమైన కాలును పునరుద్ధరించిన వైద్యులు
- ఈఎస్‌ఐ కార్డు సహాయంతో ఉచితంగా చికిత్స

నరసరావుపేట: వైద్య రంగంలో నూతన వరవడిని సృష్టిస్తూ సత్తెనపల్లిరోడ్డులోని డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్స్‌లో అరుదైన సర్జరీ విజయవంతంగా చేసి ఓ మహిళ కాలితోపాటు ప్రాణాలను కాపాడారు. లక్షల్లో ఖర్చయ్యే చికిత్సను ఈఎస్‌ఐ కార్డు ద్వారా ఉచితంగా అందజేశారు. మంగళవారం హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన మీడియా సమావేశంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..గురజాలకు చెందిన 62ఏళ్ల మరియమ్మ ఆటోలో ప్రయాణిస్తుండగా అకస్మాత్తుగా కింద పడిపోవటంతో ఆటో వెనుక చక్రం ఆమె కాళ్లపైగుండా వెళ్లింది. ఈ ఘటనలో ఆమె కాలు తీవ్రంగా దెబ్బతింది. ఆమెను నరసరావుపేటలోని కొన్ని ప్రముఖ ప్రైవేట్ హాస్పిటళ్లకు తీసుకెళ్లగా, పరిస్థితి తీవ్రంగా ఉండటంతో కాలు పూర్తిగా తొలగించాల్సిందేనని వైద్యులు సూచించారు. చివరికి స్నేహితుల సూచన మేరకు తమ హాస్పిటల్‌ను సంప్రదించారన్నారు. తమ వైద్య బృందం అధిక సమస్య ఉన్నప్పటికీ చికిత్సకు ముందడుగు వేసిందన్నారు. ప్రముఖ ఆర్థోపెడిక్-ఎముకల కీళ్ల శస్త్రచికిత్స నిపుణుడు డా.నవీన్ సుంకర ఆధ్వర్యంలో ఆధునిక టెక్నాలజీతో క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారని చెప్పారు. అనంతరం ప్లాస్టిక్ సర్జన్ సహకారంతో డీబ్రిడ్మెంట్ చేసి, చర్మ పునరుద్ధరణ చేశారు. ఎనిమిది శస్త్రచికిత్సల అనంతరం పేషెంట్ తిరిగి నడిచే స్థితికి చేరుకుందన్నారు. తమ హాస్పిటల్‌లో అన్ని రకాల ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్, ఈఎస్‌ఐ, ఎన్టీఆర్ వైద్యసేవ కార్డులు ఉన్నవారికి వైద్యం పూర్తిగా ఉచితంగా అందించబడుతుందని తెలిపారు. ఇలాంటి క్లిష్టమైన, పెద్ద ఆపరేషన్లు పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో మొదటిసారిగా తమ హాస్పిటల్‌లోనే నిర్వహించటం జరిగిందన్నారు. ఇది పల్నాడు ప్రజలకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజలందరూ తమ వైద్య సేవలు వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.


కోలుకున్న రోగితో పాటు డాక్టర్లు శ్రీనివాసరెడ్డి, నవీన్‌సుంకర

ప్రతిభావంతులకు నగదు సత్కారం

చిలకలూరిపేటటౌన్: ఈ ఏడాది పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు గ్రామస్తులు నగదుతో సత్కరించి అభినందించారు. మండలంలోని బొప్పూడి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో షేక్ పాముూరు షాహినా, షేక్ ఇమ్రాన్ లకు ఒక్కొక్కరికి రూ.1116 నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో కృష్ణమూర్తిరాజు, సీతారామరాజు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బొప్పూడి వెంకటేశ్వర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.